ప్రజాశక్తి

సోమవారం 6 మే 2024 12 పేజీలు



తిరుపతి

చిత్తూరు

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగిందని, జిల్లాలో ఓటుహక్కు కలిగి ఎన్నికల విధుల్లో ఉన్న వారు మే 1 నాటికి ఫారం 12లో దరఖాస్తు చేసుకోలేకపోయి, సంబంధింత నియోజకవర్గంలో ఓటు నమోదు గల వారికి నియోజకవర్గ ఫెసిలిటెషన్ సెంటర్ నందు మే 7,8 తేదీ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం ఎన్నికల కమిషన్ కల్పించిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలలో విధులు నిర్వర్తించే సిబ్బందికి, పీఓలు, ఏపీఓలు, మైక్రో అబ్జర్వర్ తదితర ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారికి, అత్యవసరశాఖలో పనిచేసే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల శాఖలు, పోలింగ్ విధులకు హాజరయ్యే మీడియా వారికి అథారిటీ లెటర్ మేరకు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లకు ఈ ఆదివారం మే5 న జిల్లాలోని ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నేటి నుంచి ప్రారంభమైందని అలాగే ఎలక్షన్ విధులలో ఉండి ఇతర జిల్లాల ఓటర్లకు కూడా జిల్లా

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ తీరును పరిశీలిస్తున్న చిత్తూరు కలెక్టర్ సగిలి షణ్మోహన్

గంటల వరకు క్యూలో ఉన్నవారికి ఓటింగ్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండాలని రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్‌లో సూచించారు. రేపు మే 6న కూడా ఫెసిలిటెషన్ కేంద్రంలో తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగిందని తెలిపారు. ఉదయం ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం హుమనిటీస్ బ్లాక్ 1లో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే ఎస్వీ క్యాంపస్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. అంతే కాకుండా జిల్లాలో ఓటు హక్కు కలిగి ఎన్నికల విధుల్లో ఉన్న వారు మే 1 నాటికి ఫారం 12 నందు దరఖాస్తు చేసుకోలేకపోయి, సంబంధింత నియోజక వర్గంలో ఓటు నమోదు గల వారికి నియోజక వర్గ ఫెసిలిటెషన్ సెంటర్ నందు మే7,8 తేదీ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొరకు సిఈఓ కార్యాలయం, విజయవాడ వారు అవకాశం కల్పించారని ఆ మేరకు ఆదేశాలు అందాయని తెలిపారు. పోస్టల్

2 లో

ఇండియా కూటమి అభ్యర్థి

మురళి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ:

ఇండియా కూటమి తరపున సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి పి.మురళి గెలుపు కోసం ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన ప్రచారం దళాలుగా కొల్లగుంట ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి, చిన్నచిన్న సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్ మాట్లాడుతూ తిరుపతి చాలా పవిత్ర పుణ్యక్షేత్రం అని, వేలాది మంది భక్తులు, ప్రపంచ వ్యాప్తంగా తిరుపతికి వస్తుంటారని, అటువంటి తిరుపతి పవిత్రతను కాపాడాలన్నా, అవినీతిరహిత పాలన సాగాలన్న భూకబ్జాలు దౌర్జన్యాలు అవినీతిలేని తిరుపతి సుందర నిర్మాణం జరగాలన్న సిపిఐ అభ్యర్థి మురళి గెలుపుతోనే సాధ్యమవుతుందని అన్నారు. తిరుపతి నగరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేసే పన్నులతో పాటుగా కార్పొరేటర్ పన్ను , ఎమ్మెల్యే పన్ను, మేయర్ పన్నుల పేరుతో దందాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఆటో నడుపు కోవాలన్నా, తోపుడు బండి పెట్టుకోవాలన్న రోజువారి లంచాలు చెల్లించాల్సిన పరిస్థితి ఉందన్నారు. కార్మికులకు స్థానిక ప్రజలకు భరోసా కావాలంటే తిరుపతిలో మురళి గెలుపుతోనే సాధ్యమవుతుందని ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు. సిపిఐ నాయకులు పెంచలయ్య, ఎన్‌డి.రవి, శ్రీరాములు, ప్రభాకర్, శశికుమార్, సిహెచ్ శివకుమార్, సిపిఎం నాయకులు లక్ష్మీ, వేణు, బుజ్జి, సుజాతమ్మ, రుక్కు, గుర్రప్ప, నాగరాజు పాల్గొన్నారు.

తిరుపతి- చెన్నై మధ్య 'వందే భారత్'

రెండు నెలలు ట్రయల్ రన్ నిర్వహణ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

వందే భారత్ రైళ్లకు మనదేశంలో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. సుదూర ప్రాంతాలకు వేగంగా తీసుకెళ్లే సౌలభ్యం ఉండటంతో ప్రయాణికుల నుంచి వీటికి మంచి ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలోనే వందే భారత్ స్లీపర్ రైళ్లను తీసుకువస్తున్న భారతీయ రైల్వే.. వీటితో పాటు వందే భారత్ మెట్రో రైళ్లను కూడా ప్రవేశపెడుతోంది. ఇప్పటికే చెన్నైలోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఇవి రూపుదిద్దుకున్నాయి. వచ్చే జులై నుంచి వందే భారత్ మెట్రో రైళ్ల పరుగులు పెట్టే అవకాశం ఉండగా.. ఆంధ్రప్రదేశ్‌కు కూడా వందే మెట్రోను కేటాయిస్తారని సమాచారం. ఏపీలోని తిరుపతి, తమిళనాడులోని చెన్నై నగరాల మధ్య వందే భారత్ మెట్రో రైలును నడపనున్నట్లు సమాచారం. జులై నెలలో

2 లో

ప్రశాంతంగా ముగిసిన ఏపీ ఆర్ సెట్ పరీక్షలు

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పిహెచ్‌డిలో ప్రవేశానికి చేపట్టిన ఏపీ ఆర్ సెట్ 2023 -24 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈనెల 2 నుంచి 5వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగాయి. హైదరాబాదుతో పాటు రాష్ట్రంలోని 17 కేంద్రాల్లో ఈ పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. 10,050 మంది దరఖాస్తు చేశారు. 8651 మంది పరీక్షలకు హాజరు అయ్యారు. 86.5 శాతం మంది విద్యార్థులు హాజరు అయినట్టు కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు చెప్పారు. ఏపీ రీసెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహణకు కషి చేసిన అధికారులు సిబ్బందికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఏపీ ఆర్ సెట్ ఫలితాలు ఈనెల 15వ తేదీ విడుదల చేస్తామని ఆయన తెలిపారు. జూన్‌లో అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తామని వెల్లడించారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకానికి పట్టణానికి చెందిన ఒరుగు దయాసాగర్ రెడ్డి, మధుమతిరెడ్డి దంపతులు ఆదివారం లక్షా 11 వేలా ఒక్క రూపాయిని విరాళంగా అందజేశారు. నిత్య అన్నదాన పథకానికి ఖర్చు చేయాల్సిందిగా సూచించారు. దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం కల్పించారు. ఏఈఓ సతీష్ మల్లిక్, పిఆర్ఓ నాగభూషణం నాయక్, పీఆర్వో రవి, ఏపీ ఆర్ఓ గోపాల్ పార్థసారథి పాల్గొన్నారు.

'చిక్పేట్ దొన్ని బిర్యాని' ప్రారంభం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ:

తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన చిక్పేట్ దొన్ని బిర్యానీని ప్రముఖ తెలుగు సినీహీరో శివాజీ ప్రారంభించారు. స్థానిక శివజ్యోతినగర్ వద్ద, రత్నం స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను ఆదివారం ప్రారంభించిన సినీహీరో శివాజీ, అనంతరం దొన్ని బిర్యానీని రుచి చూసి కితాబ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధినేతలు కళ్యాణ్, రితిన్ సాయి, కావ్య మీడియాతో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో చాలా ప్రసిద్ధిగాంచిందని అన్నారు. చిట్టి ముత్యాలు బియ్యాలతో చేసే ఈ బిరియాని ఎంతో రుచికరం, ఆరోగ్యకరమైనదని తెలిపారు. బెంగళూరులో ప్రసిద్ధి చెందిన ఈ బిరియాని తిరుపతి వాసులకు పరిచయం చేయాలని, మొట్టమొదటిసారిగా తిరుపతి నగరంలో చిక్కుపేట్ చికెన్ బిర్యాని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. చికెన్, మటన్, చేపలు వంటి మాంసాహారాలతో కూడిన అనేక రకాలైన ఆహార పదార్థాలు రుచికరంగా ఇక్కడ లభిస్తాయన్నారు. దొన్ని బిర్యాని వినియోగం చాలా ఆరోగ్యకరమన్నారు. రుచికరమైన చికెన్ బిరియాని రూ.190, మటన్ బిర్యానీ రూ.309 వంటి సరసమైన ధరలకు లభిస్తాయని తెలిపారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాలర్స్ దివాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్, జైవి శ్రీనివాస్, వేణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతి- చెన్నై మధ్య 'వందే భారత్'

ట్రయల్ రన్ కూడా చేపట్టనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రెండు వారాల ట్రయల్ రన్ పూర్తైన తర్వాత పూర్తిస్థాయిలో తిరుపతి- చెన్నై మార్గంలో నడపాలని కేంద్రం నిర్ణయించింది. అందులో భాగంగానే చెన్నై- తిరుపతి మధ్య వందే మెట్రో రైళ్లు నడిపేందుకు రెండు నెలలు ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు. ఇదివరకే వందే భారత్ రైళ్లు అందుబాటులో ఉండగా, 200 కి.మీ పరిధిలో ఉన్న నగరాలను అనుసంధానిస్తూ ఈ ఏడాది వందే మెట్రో రైళ్లు నడిపేందుకు భారత రైల్వే బోర్డు నిర్ణయించింది.

ఈవిషయమై అధికారుల సమాచారం... ఈ ఏడాది చివరిలోగా ఈ రైలు అందుబాటులోకి తీసుకురానున్నామని, ఒకటి, రెండు నెలల్లో వీటి ట్రయల్ రన్ ప్రారంభించనున్నామని అన్నారు. ఒక వందే మెట్రోరైలు మూడు యూనిట్లు ఉంటాయని, ఒక యూనిట్ నాలుగు పెట్టెలు కలిగి ఉంటుందని తెలిపారు. మొదట 12 పెట్టెలతో నడిపి అవసరమైతే 16 పెట్టెలతో నడుపుతామన్నారు. తిరుపతి- చెన్నై మార్గంలో నడిచే ఒక వందే మెట్రోరైలు మూడు యూనిట్లు ఉంటాయని, ఒక యూనిట్ నాలుగు పెట్టెలు కలిగి ఉంటుందని తెలిపారు. మొదట 12 పెట్టెలతో నడిపి అవసరమైతే 16 పెట్టెలతో నడుపుతామన్నారు. మొదట ఏ మార్గంలో ఈ రైళ్లు నడపాలన్న ఖరారు కాలేదని, అయినప్పటికీ, ఢిల్లీ- రేవారి రూట్లో మొదటి మెట్రో నడిపే అవకాశాలున్నాయని తెలిపారు. అలాగే, చెన్నై- తిరుపతి మధ్య నడిపే మెట్రోరైళ్ల ట్రయల్ రన్ రెండు నెలల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తిరుపతి- చెన్నై మధ్య తమిళ భక్తుల సంఖ్య ఎక్కువ మంది రైళ్లల్లో ప్రయాణిస్తూ ఉంటారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు రైళ్ళను ఆశ్రయిస్తుంటారు. వందే మెట్రో రైల్ తిరుపతి చెన్నై మధ్య నడపాలని తమిళ భక్తుల డిమాండ్ చేయడంతో రైల్వే బోర్డు ఈ దిశగా చర్యలు చేపట్టనుంది. ప్రయాణికులను రద్దీని బట్టి వందే భారత్ మెట్రో రైలు బోగీలు పెంచాలని ఆలోచన కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ల్యాండ్ టైటిల్ యాక్ట్ గురించి

చంద్రబాబే సమాధానం చెప్పాలి

టీటీడీ చైర్మన్ భూమన

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ల్యాండ్ టైటిల్ యాక్ట్ గురించి ఎన్‌డిఏలో భాగస్వామ్యం అయినా చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలని టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డి తెలిపారు. వైసిపి ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతిలో జరిగిన ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ యాక్ట్‌ను కేంద్రంలో బీజేపీనే తెచ్చిందని, ఇంత వరకు యాక్ట్ మీద ప్రాథమిక చర్చ కూడా సరిగ్గా ఆరంభం కాలేదని, దాని మీద జగన్ మోహన్‌రెడ్డి చాలా స్పీడ్‌గా పోతున్నాడంటూ చంద్రబాబే మళ్లీ ప్రచారం చేస్తున్నాడని అన్నారు. ఆరణి శ్రీనివాసులు తిరుపతిలో రెచ్చిపోయి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని కోడిపుంజు బుర్రంత మెదడు ఉన్నోడైన ఆరణి శ్రీనివాసులు అని విమర్శించారు. చిత్తూరులో అనినీతి, కబ్జాలకే ఆ ఉన్న కోడిపుంజు అంత మెదడు కూడా వాడేశాడని, తిరుపతి ఖాళీగా ఉందకుని ఇక్కడకు వచ్చాడని ధ్వజమెత్తారు. మంచి వ్యక్తులైన గురుమూర్తి, భూమన అభినయ్‌కి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న కొందరికి కొన్ని కారణాల చేత తిరస్కరించబడిన వారు కూడా 7, 8 తేదీలలో ఈ ఓటింగ్ సౌకర్యం వినియోగించు కోగలరని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంలో తాగునీరు, షేడ్, మజ్జిగ, ఫ్యాన్ తగినంత ఏర్పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అదేవిధంగా జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఈవిఎంల ప్రిపరేషన్ కమిషనింగ్ ప్రక్రియ సంబంధిత ఆర్ఓలు, జనరల్ అబ్జర్వర్ పర్యవేక్షణలో బెల్ ఇంజనీర్ల సహకారంతో పార్టీల అభ్యర్థుల సమక్షంలో నిర్వహించడం ప్రారంభం అయిన నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం పూర్తి చేసేలా, పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఆదివారం సాయంత్రం నుండి భద్రత నడుమ రేణిగుంట ఈవిఎం గోడౌన్ నుండి తీసుకెళ్లాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో పార్లమెంటు ఈవిఎం కమిషనింగ్ ప్రారంభించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నేపథ్యంలో ఏమైనా సమస్యలుంటే సత్వరమే తన దృష్టికి తేవాలని, ఎలాంటి అపోహలకు తావు లేకుండా పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు, మీడియా వారికి వివరించాలని సూచించారు.

పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలింగ్ 1506

పుంగనూరు: ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నియోజకవర్గంలో 2062 ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి మధుసూదన్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక బసవరాజ హైస్కూల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగే పోస్టల్ బ్యాట్ ఓటింగ్ మొదటిరోజు 1506 ఓట్లు పోలింగ్ జరిగినట్లు ఆర్ఓ తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకున్న 972 మంది ఉద్యోగులు

గూడూరు టౌన్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ విధులకు హాజరయ్యే ఉద్యోగులకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. గూడూరులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో 972 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. స్థానిక డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి ఏర్పాట్లు పరిశీలించారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

చిత్తూరుఅర్బన్: పోస్టల్ బ్యాలెట్‌ను ప్రభుత్వ ఉద్యోగులు ప్రశాంతంగా వినియోగించుకుంటున్న జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల 2024లో భాగంగా స్థానిక పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో 7 పోలింగ్ కేంద్రాలలో పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లు పోలీస్ ఆర్టీసీ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ఓలు డాక్టర్ జె.అరుణ, శ్రీనివాసులు రెడ్డి, విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఏజెంట్లు పాల్గొన్నారు.

ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియ పరిశీలన

తిరుపతి టౌన్: తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ స్ట్రాంగ్ రూంలో అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంల కమిషనింగ్‌ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ ఆదివారం ఉదయం 23 - తిరుపతి (ఎస్సి) పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్ సమక్షంలో జరుగుతున్న అసెంబ్లీ నియోజకవర్గ ఈవిఎం కమిషనింగ్‌ను పరిశీలించారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ 274 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంల బ్యాలెట్ యూనిట్‌కి ఎన్నికల బ్యాలెట్ పేపర్‌ను సెట్ చేసేందుకు 40 టేబుల్‌ల ఏర్పాటుతో బెల్ ఇంజనీర్లు, సిబ్బంది కలిసి కమిషనింగ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో ఉదయం నుండి ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 167- తిరుపతి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారిణి అదితి సింగ్ తదితర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ రెండు రోజుల గడువు పెంపు

చిత్తూరుఅర్బన్: ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోనట్లయితే వారికి మే 6, 7, 8న మరో అవకాశం కల్పించబడిందని, నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాలతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల విధినిర్వహణలో ఉండే ఉద్యోగుల కోసం ఆయా నియోజకవర్గాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబడిందని, అదేవిధంగా ఇతర జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్ చేసుకున్న వారికి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లో ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందనన్నారు.

సజావుగా కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షణ్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పిఓలు ఏపీఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లు, అంగన్వాడీలు ఈనెల 5న పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించు కునేందుకు అవకాశం కల్పించగా... ఎన్నికల విధులు నిర్వర్తించనున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్ తెలిపారు. చిత్తూరు జిల్లాలో 7 నియోజకవర్గ కేంద్రాలలో ఫెసిలిటేషన్ సెంటర్‌ల ఏర్పాటు, చిత్తూరు జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగస్తులు జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద షెడ్‌లు, తాగునీరు, అవసరమైన వసతులు ఏర్పాటు చేసిన జిల్లా యంత్రాంగం ఆర్ఓలు ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఉంటూ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షించారు. జిల్లా సచివాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో, పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతోందని తెలిపారు.

నేనెవరికీ ఇబ్బంది కలిగించలేదు..

నా పై దుష్ప్రచారం చేస్తున్నారు: మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- పుంగనూరు: నేనెవరికీ ఇబ్బంది కలిగించలేదని, రౌడీయిజాన్ని అంటగట్టి తన పై తెలుగుదేశం పార్టీ దుష్ప్రచారం చేస్తుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పుంగనూరులో వివిధవర్గాలతో మంత్రి ఆదివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి ప్రజల ముందు ఎల్లప్పుడూ కనిపిస్తూ ఉంటుందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆయా వర్గాలకు అందించనున్న సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఎమ్మెల్యేగా తనను, రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. అనంతరం ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నామినేషన్ వేసిన వెంటనే ఆర్యవైశ్య సంఘంతో భేటీ అవడం ఆనవాయితీ అన్నారు. ఇప్పుడు మళ్ళీ రెండోసారి భేటీ అవడం సంతోషంగా ఉందని చెప్పారు. కరోనా సమయంలో సొంత నిధులతో పుంగనూరు, మదనపల్లిలో ఆక్సిజన్ అందించామన్నారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో పుంగమ్మ చెరువును అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే పూర్తి చేశామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. గతంలో పుంగనూరు ప్రాంతంలో కర్ణాటక పోలీసులు అక్రమంగా వచ్చి వ్యాపారులను బెదిరించే వారు అక్కడ ప్రభుత్వంతో మాట్లాడి వ్యాపారాల జోలికి వారు రాకుండా చర్యలు చేపట్టామన్నారు. ఆంధ్ర ప్రజలను మోసం చేసిన కిరణ్ కుమార్ రెడ్డికి ప్రజలు ఓటువేసే పరిస్థితి లేదన్నారు. వైఎస్ జగన్‌ను అరెస్టు చేస్తానని, విభజనకు సహకరిస్తానని చెప్పి కిరణ్ ముఖ్యమంత్రి అయ్యారని, కిరణ్ కుమార్ రెడ్డి ఆంధ్ర ప్రజలకు, వైఎస్ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచాడని ఆరోపించారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా రౌడీయిజం చేసింది టిడిపి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి అని, ఆయన కారణంగా ఒక పోలీసు కన్ను కూడా కోల్పోయాడని, ఇలాంటి వారికి మద్దతు ఇవ్వకూడదని ప్రజలను కోరుతున్నానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా, కొండవీటి నాగభూషణం, జయరామిరెడ్డి, అమరేంద్ర పాల్గొన్నారు.

పోలీస్ తీరుపై వైఎన్ఆర్ ఆగ్రహం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఓటర్లను ప్రలోభపెడుతున్న వారిని పట్టిచ్చినా పోలీసులు వదిలేస్తున్నారంటూ వైసిపి అభ్యర్థి విజయానందరెడ్డి ఆదివారం స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట అర్ధనంగా నిరసన వ్యక్తం చేశారు. వైఎన్ఆర్‌కు మద్దతులుగా వైసిపి నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయటి నుండి వచ్చిన వ్యక్తులు చిత్తూరు నియోజకవర్గంలో మద్యం, డబ్బులు విచ్చలవిడిగా పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని సాక్షాత్తూ తానే పోలీస్ టాప్‌లైన్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న వారి నగదుతో సహా పోలీసులకు అప్పగిస్తే గంట వ్యవధిలో వదిలిపెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై పోలీసులు కేసులునమోదు చేయాలని కోరారు. చిత్తూరు డిఎస్పీ, సిఐ సద్దిచెప్పడంతో ఆందోళన విరమించారు.

వైసిపిలో చేరుతున్న టిడిపి నాయకులు

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-వెంకటగిరి:

వైసిపి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి సమక్షంలో నియోజక వర్గంలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి నేతలు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి వైసిపిలో చేరుతున్నారు. స్థానిక నేదురుమల్లి నివాసంలో ఆదివారం సైదాపురం మండలం నుంచి తిప్పిరెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ పి పుల్లయ్య, తుమ్మల తలుపురు మాజీ ఉప సర్పంచ్ బత్తల రవితో పాటు పలువురు నాయకులకు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి విజయానికి అందరూ కృషి చేయాలని, వైసిపితోనే వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదాపురం మండల వైసిపి కన్వీనర్ మన్నారపు రవికుమార్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ

ఆదరిస్తే అందుబాటులో వుంటా..

డాక్టర్ నెలవల విజయశ్రీ

ప్రజాశక్తి -దొరవారిసత్రం: తనను ఆదరిస్తే నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో వుంటానని సూళ్లూరు పేట నియోజకవర్గ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. ఆదివారం దొరవారిసత్రం మండల పరిధిలోని వడ్డీ కండ్రిగ, చవటకండ్రిగ, మేల నాలతూరు, సింగనా లతూరు తదితర గ్రామాల్లో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావుని గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి పరసారత్నం మాట్లాడుతూ ఆడబిడ్డను ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తారని తెలిపారు. అనంతరం చంద్రబాబు పథకాలను కర పత్రాల ద్వారా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం మండల పార్టీ కన్వీనర్ వేమసాని శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో సాగింది. టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు జకరయ్య, మైనార్టీ అధ్యక్షులు ఎస్ కె షబీర్, మాజీ ఎంపిటిసి ఉదయ్ కుమార్, బిసి సెల్ నాయకులు వంకా సుధాకర్ యాదవ్, సగిలాల రమణయ్య యాదవ్, పురుషోత్తం యాదవ్, మండల నాయకులు బాబు నాయుడు, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పవన్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని క్షీర సముద్రం గ్రామం వద్ద చోటు చేసుకుంది. స్థాని కుల కథనం మేరకు.. పొదలపల్లి గ్రామానికి చెందిన నాగరాజు కుమారుడు పవన్ (24) పల్లిపట్టు నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో తిరిగి వస్తుండగా క్షీరస ముద్రం గ్రామానికి చెందిన జగదీశ్వర నాయుడు ద్విచక్ర వాహనంలో రోడ్డు క్రాస్ చేస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకున్నాయి. ఈ ప్రమాదంలో పవన్ అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన జగదీశ్వర్ నాయుడుని చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ రాజ కుల్లాయప్ప కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చిత్తూరు ఆస్పత్రికి తరలించారు.

రెడ్ సంస్థ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు వీర భద్ర ఆలయంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ అండ్ ఆంధ్ర మహిళా మండలి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర మహిళ మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిణి మాట్లాడుతూ రెడ్ సంస్థ సేవలు అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమానికి దాతగా సభ్యు రాలు విరజారెడ్డి ఐదు వేలు రూపా

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దాతలు

యలు అందించారు. ఈ కార్యక్ర మంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు శశిరేఖా,లక్ష్మి, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, మెదురు శ్రీనివాస ఆచారి, పల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కూటమికే బలిజల మద్దతు..

- చదలవాడ హరిబాబు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాబోయే ఎన్నికల్లో బలిజలంతా జనసేన, టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని గూడూరు బలిజ సంఘం నాయకులు చదలవాడ హరిబాబు పేర్కొన్నారు. గూడూరు తిలక్ నగర్‌లో ఉన్న ప్రైవేటు ఫంక్షన్ హాలులో బలిజ సమాజిక వర్గ సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు చదలవాడ హరిబాబు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో 15 శాతం బలిజ ఓటర్లు ఉన్నారని పవన్ కళ్యాణ్‌కు మద్దతు తెలుపుతూ రాబోయే

సమావేశంలో పాల్గొన్న బలిజ సంఘం నాయకులు

ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థులు పాశం సునీల్ కుమార్, వరప్రసాద్‌ని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ముని గిరీష్, మదన మేటి రమణయ్య, శివకుమార్, పెటేటి చంద్రనిల్, రమేష్ , మోహన్, ఇంద్రనీల్ పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా: నూకతోటి రాజేష్

ప్రజాశక్తి- సత్యవేడు: సత్యవేడు నియోజక వర్గ ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని ఇరుగుళం పంచాయతీ పరిధిలో ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన వైసిపి నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, రఘుపతి రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపిస్తే సంక్షేమ పథకాలు అందు తాయని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్

ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రవి రెడ్డి, రూబెన్, గోవింద స్వామి, శేఖర్, ఎంపిటిసి సరవన, బాలయ్య, వైసిపి నాయకులు పునీత్ కుమార్, మస్తానమ్మ, రెడ్డి, రమణ, పెద్దిరెడ్డి వంశీ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందస్వామి, పరంధాం, కమల్, పలువురు పార్టీ శ్రేణులు పా ల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **M BABU S/o Late Munaswamy, R/of 7-25, Venkata Puram Village, B N.R Peta Post, Chittoor Rural Mandal, Chittoor District, Andhra Pradesh.**

Name of political party: **INDIAN NATIONAL CONGRESS PARTY**

(Independent candidates should write Independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY (APLA-2024)**

*Name of Constituency: **173 - PUTHALAPATTU CONSTITUENCY**

I, **M. BABU** (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

Sl. No.	Name of the Court	Case No.and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Special Mobile magistrate Ongole AP	CC No 99/2017	Trail	U/s 138 and 142
2.	11th ACMM Bangalore Karnataka	CC No 50223/2023	Trail	U/s 420,417, 437
3.	Principle civil Judge & J.M.F.C kolar Karnataka	CC No 368/2017	Trail	U/s 138 of NI ACT
4.	II ACMM Court Bangalore	CC No 242/2023	Trail	U/s 420 ,504,506 R/w section 34 of IPC

(B)Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court &date(s)of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	NA	NA	NA
2.	NA	NA	NA
3.	NA	NA	NA
4.	NA	NA	NA

Sd/- M.BABU,
173- Puthalapattu Constituency

పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో చేరిన దృశ్యం

టిడిపిలోకి వలసలు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: తిరుపతి రూరల్ మండలంలో టిడిపిలో పలువురు చేరుతున్నారు. ఆదివారం సి మల్లవరం పంచాయతీకి చెందిన ఓడుగు శంకర్ రెడ్డి, జి.గిరిధర్ రెడ్డి, కె.విజయ్ కుమార్, మొక్కల గోపి రెడ్డి, రఘు, గోవిందరెడ్డి, రమేష్, దొరస్వామి రెడ్డి, సురేష్ రెడ్డి, కుప్పిరాజు రెడ్డి, రాజేష్ రెడ్డి, ఓ.నాదమని రెడ్డి, రామచంద్రయ్య ఆదివారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో చేరారు.

గాంధీ పురంలో.. మండలంలో వైసిపి నేతలు, కార్యకర్తలు, వరుసగా షాక్‌లు ఇస్తున్నారు. ఆదివారం పెరుమాళ్లపల్లి పంచాయతీ, గాంధీపురానికి చెందిన బాలాజీ, అశోక్, జ్ఞానేంద్ర, వెంకటాద్రి, వంశీ, ప్రకాష్, నాగార్జున, చిన్నరాయుడు, రవితేజ, సాయి తేజ లు శ్రీనగర్ కాలనీకి చెందిన పద్మావతి, లారెన్స్, సుమతి, మోహిత, ప్రియ, జ్యోతి, అనురాధ, జాను, సాయి, సంపూర్ణమ్మ, ముని లక్ష్మమ్మ, భావన, నీలా, సుగుణ, జయంతి, జస్వంత్ లు పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, నాయకులు కత్తి సుధాకర్, రవిచంద్ర నాయుడు, మనోహర్ చౌదరి, అశోక్, భాస్కర్, జానకి పాల్గొన్నారు.

బాలాయపల్లిలో వైసిపి నాయకుల ప్రచారం

'అభివృద్ధి కావాలంటే రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి'

ప్రజాశక్తి -బాలాయపల్లి: అభివృద్ధి కావాలంటే నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని మాజీ ఏఎంసీ ఛైర్మన్ వెందొటి మధు సూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గొట్టికాడులో ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు పేద, బడుగు ,బలహీన , వర్గాల వారికి సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చేసుకోవాలన్నారు. ఈ నెల 13వ తేదీ నిర్వహించే సార్వత్రిక ఎన్నికలలో ఓటు వేసి వెంకటగిరి నియోజకవర్గ వైసిపి శాసనసభ అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని, తిరుపతి ఎంపీ గురుమూర్తిని గెలిపించాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే అందరం పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టి కాడు సర్పంచ్ వెందోటి.సుప్రజ, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

ప్రతి విద్యార్థికీ ఓ లక్ష్యం ఉండాలి: సిపాయి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రతి విద్యార్థీ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు నిరంతరం శ్రమించాలని శాసన మండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన తిరుపతి ప్రెస్ క్లబ్ సభ్యుల పిల్లలు 24 మందికి ఎమ్మెల్సీ పురస్కారాలను, నగదు ప్రోత్సాహాన్ని అందించారు. జర్నలిస్టులతో తనకు మంచి అనుబంధం ఉందని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎక్కువ సమయం సమాజం కోసం పనిచేసే వారిలో జర్నలిస్టులు ప్రథమ మన్నారు. వారి పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తానన్నారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి శ్రమించాలని, అప్పుడే వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుతారన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, బాలచంద్ర మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యుల పిల్లల కోసం గత రెండేళ్లుగా విద్యా ప్రోత్సాహకాలను, ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సునీల్ , మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి: రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి -బాలాయపల్లి : వైసిపి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేస్తే మీ గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తాం..' అని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఆక్క సముద్రం, పల్లిపాడు వెంకట్ రెడ్డి పల్లి గ్రామాల్లో వైసిపి వెంకటగిరి నియోజకవర్గం అభ్యర్థి, తన తనయుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆమె విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారిని గుర్తుపెట్టుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ వెందొటి మధు సూధన్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ వెందొటి కార్తిక్ రెడ్డి, వైసిపి మహిళా అధికార ప్రతినిధి రాయి దేవిక చౌదరి, బద్వేలు రవీందర్ రెడ్డి, గోపాల్ యాదవ్, నరేంద్ర యాదవ్, రామ్మూర్తి యాదవ్, హసన్, వెంక టేశ్వర్లు,గున్నంరెడ్డ. భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

ఫోరం ఫర్ ఆర్‌టిఐ
తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ప్రశాంత్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఫోరమ్ ఫర్ ఆర్‌టిఐ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఎస్ఆర్ ప్రశాంత్ నియమితు లయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ఆదేశాలతో ఏపి రాష్ట్ర కార్యదర్శి అజయ్ ప్రసన్న కుమార్ ప్రశాంత్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీతి నిజాయతీగా న్యాయం కోసం నిరంతరం కృషి చేయాలని ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ శ్రేణులను కలుపుకొని రాజ్యాంగ పరిరక్షణ కోసం పాటుపడాలని, అవినీతిని అరికట్టేందుకు ఆర్‌టిఐ ద్వారా కృషి చేయాలని సూచించారు.

లీకేజి అవుతున్న తెలుగుగంగ పైపులైను

తెలుగు గంగ పైప్ లైన్ లీకేజ్

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలం రాజుల కండ్రిగ వద్ద ఆదివారం తెలుగు గంగ తాగునీటి వాటర్ పైప్ లైన్ లీకేజి అయ్యింది. దీనికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

యువ సమాజ్ నిర్మాణ సంస్థ ఆర్థిక సాయం

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని వికృతి మాల గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఛారిటబుల్ ట్రస్ట్‌లో వినికిడి, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి యువ సమాజ్ నిర్మాణ సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గానుగ పెంట రమేష్, అధ్యక్షులు తాళిక్కాల్ వెంకటేశ్వర్లు ఆదివారం మూడువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.

టిడిపి కార్యకర్తలపై
చర్య సరికాదు: మాజీ మంత్రి

ప్రజాశక్తి-బుచ్చి నాయుడుకండ్రిగ:

సత్యవేడు నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు ఆరుగురిని నాలుగు రోజుల క్రితం బుచ్చినాయుడు కండ్రిగ టిడిపి మండల అధ్యక్షులు సుధాకర్ నాయుడు ఏకపక్ష నిర్ణయంతో తొలగిస్తున్నట్లు చెప్పటం సరికాదని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.తిరుపతి జిల్లా టిడిపి పార్లమెంటు కార్యాలయంలో ఆ పార్టీ రాయలసీమ జోన్ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ , టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు మాధవ నాయుడు, అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సత్యవేడు నియోజక వర్గంలో ఆరుగురు కార్యకర్తలు టిడిపికి అవసరమని ఈ కార్యకర్తలు వేణుగోపాలపురం ఎంపీటీసీ మనోహర్ నాయుడు, తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు జి సత్య నారాయణ, మండల ఐటీడీపీ సోషల్ మీడియా ప్రతినిధి రమేష్ మండల మహిళా అధ్యక్షురాలు ఎస్ ఉషారాణి తిరుపతి పార్లమెంటు తెలుగు రైతు విభాగం కార్యదర్శి కే రమణయ్య యాదవ్, సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త మునుసుబ్బయ దామా మునెయ టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జి, నాగలాపురం సీనియర్ నాయకులు విజయ్ కుమార్ సమక్షంలో పార్లమెంటు టిడిపి పార్లమెంటు కార్యాలయంలో మండల పార్టీ తీసుకున్న సస్పెన్షన్ నిర్ణయం సరి కాదన్నారు. వారి సేవలు టిడిపికి ఎంతో అవసరమని, ఈరోజు నుండి సత్తి వేడు నియోజకవర్గ శాసనసభ ఎన్నికలకు భారీ ఎత్తున అందరూ కలిసి ప్రచార కార్యక్రమం చేయాలని వారు సూచించారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

R. Raja, S/o Late Ramamurthy, 2-103, Ananthapuram (V), B.N.R.Peta (P), Chittoor Rural mandal INC, General Assembly Election 2024 AP, 173- Puthalapattu Constituency

1. I R.Raja , a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Katpadi Court, Tamilnadu	Fir No 107/24	Trail	U/d 379, 430 IPC

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NA	NA	NA

Sd/- R. Raja,
173-Puthalapattu Constituency

వైసిపికి పాలపర్తి బాబు యాదవ్ రాజీనామా

నేడు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -రామచంద్రాపురం: రామచంద్రాపురం వైసిపి డివిజనల్ అధ్యక్షుడు పాలపర్తి బాబు యాదవ్ వైసిపి డివిజనల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్రాపురం మాజీ జెడ్పిటిసి పాలపర్తి గౌరీ, పాలపర్తి బాబు యాదవ్ సంఘం నాయకుడుగా మండల ప్రజలకు సుపరిచితులు. చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) పోరాట పటిమ, నిజాయతీ, టిడిపి సిద్ధాంతాలను నమ్మి సోమవారం టిడిపిలో చేరనున్నట్లు ఆయన తెలిపారు. రామచంద్రాపురం మాజీ ఎంపిపి, ప్రముఖ పారిశ్రామికవేత్త తానికొండ కేశవ నాయుడు గత కొంత కాలంగా వ్యాపారాలతో బిజీ కారణంగా పార్టీ కార్యక్రమాలకు దూరమయ్యారు. దీంతో చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులిపర్తి నాని, మండల పార్టీ నాయకులు సోమవారం 10 గంటలకు తాటిమాకుల కండ్రికలో తానికొండ కేశవుల నాయుడుని టిడిపిలోకి ఆహ్వానించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి తెలిపారు. తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం నుండి ఆర్‌సిపురం, తాటిమకుల కండ్రిగ, తిమ్మరాజు పల్లి, నెత్త కుప్పం, అనుపల్లి వరకు భారీ స్కూటరు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి కార్యదర్శి రావిళ్ల గిరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి కూటమి నాయకులు, అభిమానులు, యువత హాజరు కావాలని పిలుపు నిచ్చారు.

ప్రజా ఆశీర్వాద పాదయాత్ర

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: శ్రీకాళహస్తి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదివారం ప్రజా ఆశీర్వాద పాదయాత్ర ఆదివారం నిర్వహించారు. ఏర్పేడు మండలంలోని ప్రజా ఆశీర్వాద పాదయాత్ర పల్లంపేట, గొల్లపల్లి, పల్లం, చింతలపాలెం, వెంకటాపాలెం, బండి వానపల్లి, పరమాల పల్లి, మల్లంపల్లి, రాజుల పాలెం, పంగూరు, పాగాలి, కుమ్మరి కండ్రిగ, కాట్రకాయలగుంట, శివగిరిపల్లి, జంగాలపల్లి, కృష్ణంపల్లి, దుర్గి పేరి, నాగంపల్లి, నచ్చనేరి, ఆమందూరు, ఏర్పేడు, సీతారాంపేట మీదుగా సాగింది. ఆ తర్వాత ఇసుక తాగేలి, పాత వీరాపురం, మాదమాల, అంజిమేడు, కొత్త వీరాపురం, మోదుగులపాలెం, కోబాక, బండారుపల్లి, మనసముద్రం, మేర్లపాక, చిందేపల్లి గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి రోజా

ఫెసిలిటేషన్ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు జెడ్పీ ఉన్నత(బాలికలు) పాఠశాల, పుత్తూరులో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్కె రోజా, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ లు ఆదివారం ఈ కేంద్రాన్ని పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు విధిగా ఎపిక్ ఐడి (ఓటరు కార్డు), ఆధార్ కార్డ్ గానీ ప్రభుత్వంచే జారీ చేసిన ఇతర గుర్తింపు కార్డులు గానీ, ఎన్నికల విధులకు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల కాపీలను తీసుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. నగరి నియోకవర్గంలో 1107 బ్యాలెట్ ఓట్లు ఉన్నాయని వీటిలో 12 డి కేటగిరిలో 64 ఓట్లు, 12 కేటగిరిలో 1043 ఓట్లు ఉన్నాయన్నారు.

చర్చి ప్రార్థనలో పాల్గొన్న మంత్రి రోజా

చర్చి ప్రార్థనలో మంత్రి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్‌కె రోజా పుత్తూరు లోని గుడ్ షెఫర్డ్ చర్చి, సెయింట్ పాల్స్ లూథరన్ చర్చిలకు ఆదివారం విచ్చేశారు. చర్చి నిర్వాహకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. చర్చి ఫాదర్ లు విశేష ప్రార్థనలు నిర్వహించి మంత్రిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హెన్రీ భాస్కర్, విజయకుమార్, ప్రవీణ్ కుమార్, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ సమస్యలకు పరిష్కారం చూపండి..

సిపిఎం నాయకులకు కోటంబేడు గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : భూ సమస్యలకు పరిష్కారం చూపాలని శ్రీ కాళహస్తి మండల పరిధిలోని కోటంబేడు హరిజనవాడ, అరుందతీవాడకి చెందిన నాయకులు సిపిఎం నాయకులకు ఆదివారం వినతిపత్రం అందించారు. రైతుల సమస్యలను అధికారులు పరిష్కరించాలని గూడూరు డివిజన్ రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా భూమిని సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న దళితులకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బివిరమణయ్య, రాజగోపాల్, బి నారాయణ, బి చంద్రయ్య పాల్గొన్నారు.

సిపిఎం నాయకులకు సమస్యలు వివరిస్తున్న కోటంబేడు గ్రామస్తులు

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

చెవిరెడ్డి లక్ష్మి ప్రచారం

ప్రజాశక్తి- రామచంద్రాపురం:

'కష్టం వచ్చినా.. పండుగ వచ్చినా.. ఆనందం వచ్చినా.. ఆపదలో ఉన్నా.. నేనున్నాను.. అంటూ అడగకనే అన్నీ ముందుండి సాయం చేసే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డిని పెద్ద మనస్సుతో ఆదరించి గెలిపించాలని చెవిరెడ్డి లక్ష్మీ ఓటర్లను అభ్యర్థించారు. ఓటేరు పంచాయతీ పరిధిలో ఆదివారం చెవిరెడ్డి లక్ష్మీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమం, చేసిన అభివృద్ధిని వివరించారు. తండ్రికి తగ్గ తనయుడుగా జనం ముందుకు వచ్చిన తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ నిర్వహణపై చర్చిస్తున్న నగరి నియోజకవర్గ ఎన్నికల అధికారి

'నేడు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చు..'

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది, అత్యవసర శాఖలో పనిచేసే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల శాఖలు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు వారి ఓటు హక్కుని నేడు, రేపు వినియోగించుకోవచ్చునని నగరి నియోజకవర్గ ఎన్నికల అధికారి తెలిపారు. ఆదివారం ఎన్నికల అభ్యర్థులతో ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 గంటలకు పైగా ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదన్నారు. ప్రచారానికి వెళ్లే సమయంలో పోలీసులకు తప్పని సరిగా సమాచారం అందించాలన్నారు. 170 నగరి నియోజకవర్గంలో ఫెసిలిటేషన్ కేంద్రం పుత్తూరు జడ్పీ ఉన్నత(బాలికలు) పాఠశాల, పుత్తూరులో ఏర్పాటు చేశామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు విధిగా ఎపిక్ ఐడి (ఓటరు కార్డు), ఆధార్ కార్డ్ కాని ప్రభుత్వంచే జారీ చేసిన ఇతర గుర్తింపు కార్డులు కాని ఎన్నికల విధులకు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల కాపీలను తీసుకు వెళ్లాలని సూచించారు. నగరి నియోకవర్గంలో 1107 బ్యాలెట్ ఓట్లు ఉన్నాయని వీటిలో 12 డి కేటగిరిలో 64 ఓట్లు, 12 కేటగిరిలో 1043 ఓట్లు ఉన్నాయన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **CHITTEPU VENKATACHALAPATHI, S/o Late VENKATAIAH, Aged 45 years, Resident of D.No.7-100, NTR Colony, Venkatagiri, Munispality, Tirupathi District, A.P., Pin-524132,**

Name of political party : **INDEPENDENT**

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

Name of Constituency : **122- VENKATAGIRI Assembly Constituency.**

I, **CHITTEPU VENKATA CHALAPATHI,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.NO.	Name of court	Case No. and date	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
3	JMFC Venkatagiri	Cr.No. 153/2023 of Venkatagiri P.S. Dated: 04.08.2023	The case is under investigation and Charge sheet Not yet filed	**Under Section 143, 147, 149, 341, 427, 153a, 120b, 307,326 (B),290 r/w 34 IPC, Brief description of offence: - Law and order problem and restrained the complainant and poured petrol and try to lit fire them to intent to kill him.**

(B) Details about the cases of conviction for criminal offences

S.NO.	Name of court & date (s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- (CHITTEPU VENKATA CHALAPATHI)

MLA CONTESTING CANDIDATE , 122-VENKATAGIRI AC (AP)

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
సోమవారం 6
మే 2024

చంద్రబాబు మ్యానిఫెస్టోను మోడీ నమ్మట్లేదు: రాంకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-దక్కిలి

ంచంద్రబాబు విడుదల చేసిన మ్యానిఫెస్టోను కూటమిలో భాగస్వామి నరేంద్ర మోడీ నమ్మక పోవడంతో ఆయన ఫోటో బీజెపి గుర్తు ఆ మేనిఫెస్టో కాఫీలో మాయమయ్యాయని వెంకటగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మండలంలోని దక్కిలి, వెలుకల్లు, వెంబులూరు, మోపురు వెల్లంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎన్నికలలో భారీ క్రెసిత్ ఏర్పాటుచేసిన గజమాలతో

నేదురుమల్లికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ మళ్ళీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీఎం కావడం తథ్యమన్నారు. తనను ఎమ్మెల్యేగా, ఎంపిగా ఎం.గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపిస్తే అభివృద్ధి పరుగులు పెట్టిస్తానని భరోసా ఇచ్చారు. పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన దక్కిలి మండల వాసి కురుగొండ్ల రామకృష్ణ తన సొంత మండలానికి శాశ్వత ప్రాతిపదికన ఏమి అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, మునిరాంరెడ్డి, మధు, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటరమణ, మురళీకృష్ణ, వేణునాయుడు, వేణు, దశరథరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోబీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: మాజీ మంత్రి

ప్రజాశక్తి-గంగావరం:

పలమనేరు నియోజకవర్గ దోబీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణం గంటావురు సమీపంలో గల ధోబీ ఘాట్ వద్ద ఆ సంఘ నాయకుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి బీసీలు వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. అందుకే బీసీల అభ్యున్నతికి పార్టీ ఎప్పుడు ముందుంటుందని గతంలోనూ ఆదరణ పథకంతో ఆదుకుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ధోబీ సంఘ నాయకులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా పార్టీ అధికారంలోకి రాగానే వాటిని తప్పక పరిష్కరిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్.వి. బాలాజీ, పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కందూరులో చల్లా రామచంద్రారెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-సోమల:

సోమల మండలం కందూరు గ్రామంలో ఆదివారం కూటమి టిడిపి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి భారీ ర్యాలీ నిర్వహించి ప్రచారం నిర్వహించారు. ఆదివారం వారపు సంత కావడంతో మొదట గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఆ తరువాత బస్టాండ్ కూడలిలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ప్రతి ఒక్కరూ కూడా సూపర్ సిక్స్ పథకాల పట్ల ఆకర్షితులై తమ ఓటును సైకిల్ గుర్తుపై ముద్రించాలని కోరారు. కార్యక్రమంలో భారీగా టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీకి ప్రజాదరణ ఉంది: కుమార్ రాజా

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్:

గ్రామాల్లో ప్రజల నుంచి వైసీపీకి విశేష ఆదరణ ఉందని మాజీ చిత్తూరు జెడ్పీ ఛైర్మన్ కుమార్ రాజా స్పష్టం చేశారు. ఆదివారం బంగారుపాళ్యం మండలం టేకుమందలో ఎన్నికల ప్రచారాన్ని మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ మోసపూరిత హామీలతో టీడీపీ అధికారంలోకి రావాలని చూస్తోందన్నారు. టీడీపీకి ఓటేస్తే భవిష్యత్తు మనమే పాడు చేసుకున్నట్లవుతుందన్నారు. వైసీపీ చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను గుర్తించి ఫ్యానుకు ఓటేసి మరో సారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శిరీష్ రెడ్డి, అమర్నాథ్, రత్నయ్య, థామస్, ప్రకాష్, కిషోర్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-కార్వేటినగరం:

మండల పరిధిలోని కొల్లాగుంట పంచాయతీలో వైసీపీ బూత్ కన్వీనర్ పట్టుల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని గెలిపించాలని అభ్యర్థించారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎంపీ రెడ్డెప్పను ఆత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యం రెడ్డి, సోము, లవకుమార్, లడ్డూ, మునిబాబు, మాయకృష్ణ, రవి, విష్ణు, చంద్రబాబు, పుపు, శోభన తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో వైసీపీ నాయకులు

ఎన్నికల వేళ.. ఇంటిపోరు ఇంతింతకాదయా!

ప్రజాశక్తి-దక్కిలి:

తెల్లవారంగానే.. ఏడు గంటల సమయం. ఆ తిరి ద్వితీయ శ్రేణి నాయకుడు వెంకటేశ్వర్లు ఫోన్ బ్రింగ్.. బ్రింగ్ అని మోగతోంది. రాత్రి ఇంటికి లేటుగా వచ్చిన అతను అబ్బా.. అని నిద్రమత్తు వదిలించుకుంటూ మంచం మీద నుంచి లేచి ఫోన్ ఎత్తాడు. అన్నా.. అన్నా.. రెడీ అవుతున్నా.. రెండు నిమిషాల్లో వచ్చేస్తా.. రామాలయం దగ్గర ఉండు.. అని చెప్పి ఫోను పెట్టేశాడో లేదో.. ఇంటి పోరు మొదలైంది.

వెంకటేశ్వర్లు భార్య పద్మ ఒక్కసారిగా మాటల తూరు పెంచింది. అది హోరుగా మారింది. ఇంతకీ ఆ ఇంటి మహాలక్ష్మి పద్మ.. ఎత్తుకున్న తిట్ల పురాణం ఏమిటో ఓసారి తెలుసుకుందాం.

పద్మ: అనుకుంటూనే ఉండా.. ఈరోజు ఇంకా ఆ దరిద్రపు ఫోన్ మొగలేదే అని.. ఫోన్ రానే వచ్చింది. ఇప్పుడు ఇంటి నుండి పోతే.. ఏ వేళకు ఇంటికి వస్తావో?

వెంకటేశ్వర్లు: నిజమే.. పద్మా.. మా పార్టీ పెద్ద మనిషి ఫోన్ చేశాడు. ఈ రోజు మన పక్క ఊరిలో ప్రచారమట. ఏడు గంటలకే రెడీ అయి రమ్మన్నాడు. ఉదయాన్నే నన్ను లేపు ఉండొచ్చు కదా..

పద్మ: పదిహేను రోజుల నుంచి నువ్వు ఇంట్లోనే సరిగా ఉండటం లేదు. సేద్యం పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. నిమ్మ చెట్లు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదు. పొద్దున్నే ఫోన్ రావడం.. పార్టీ మీటింగ్‌లు.. ప్రచారాలంటూ వెళ్లి ఆర్ధరాత్రి వస్తున్నావ్.. ఇలా అయితే ఎలా..?

వెంకటేశ్వర్లు: మరి ఏందనుకున్నవే లీడర్ అంటే.. మా పార్టీ పెద్ద మనిషికి మన మండలంలో తిరిగేటప్పుడు నేను లేకుంటే వెలితిగా ఉంటాడట. అన్ని తిళ్లకు నన్నే పిలుస్తాడు. ఈసారి ఆయన కోసం గట్టిగా కష్టపడి తిరిగి గెలిపించుకోవాలి

పద్మ: నీ రాజకీయాలు.. పార్టీ సంగతి సరేగానీ, ఇంటి సంగతి.. సేద్యము, పిల్లల్ని కాలేజీలో చేర్పించాలి అవేమన్నా మాట్లాడేది ఉందా? లేదా?

వెంకటేశ్వర్లు: రేపు సోమవారం ఎలక్షన్.. గట్టిగా వారం రోజులు పార్టీ కోసం తిరగకపోతే ఎలా.. సేద్యం పనులు మన పాలేరు రమణగాడుకి చెప్పాను. తోటలకు నీళ్ళు వాడు కడుతున్నాడు. పిల్లల్ని కాలేజ్ చేర్పించేందుకు ఇంకా టైం ఉందిలే.. తర్వాత మాట్లాడదాం

పద్మ: పొద్దున్నే లేపి పార్టీ.. పార్టీ అనుకుంట పోతున్నవ్.. ఇంటి సామాన్లు తెచ్చి, ఇరవై రోజులైంది. అప్పటి నుంచి ఏం పట్టింపుకోవడం మానేశావ్.. ఇల్లు ఎట్ల గడుస్తుందో ఆ ఆలోచన అన్నా ఉందా?

వెంకటేశ్వర్లు: ఆరే.. పొద్దున్నే ఇదేమి గొడవే? ఆడ మా పార్టీ గెలుస్తదా.. లేదా.. అని మేం టెన్షన్లో ఉంటే.. రోజు నీదే పెద్ద గొడవ అయిపోతుంది.

పద్మ: మరి.. పదిహేను రోజుల నుంచి పొద్దున్నే టిఫిన్, మధ్యాహ్నం బిర్యాని రాత్రి పూలుగా తాగి వస్తున్నావ్.. నీకేం తెలుస్తాయి ఇంట్లో కష్టాలు. పిల్లలకి సెలవులే కదమ్మ ఊరుకు పంపమని మా అమ్మ ఫోన్ మీద ఫోన్ చేస్తుంది. వాళ్లని మా అమ్మ వాళ్ళ ఊర్లో వదిలి రావాల్నా నీకు తీరిక ఉండటం లేదు. కరెంట్ బిల్లు, టీవీ బిల్లు, పనిమనిషికి జీతం వంట అవసరాల కోసం పక్కింటి ఆమె దగ్గర 5000 అప్పు తీసుకుని వారం అయింది. ఇంకా ఇవ్వకపోతే ఆమె ఏమన్నా అనుకోదా. నీకు ఇవన్నీ చెప్తామంటే వినే తీరిక లేక పోయా. ఫోన్ రాగానే బిర.. బిరా ఇంట్లోంచి వెళ్ళిపోతుంటావ్.

వెంకటేశ్వర్లు: సరేగానీ అవన్నీ నేను చూసుకుంటా.. మా సారు గెలుస్తే మన పరిస్థితి మారిపోతుంది.. త్వరగా టీ పెట్టు.. నేను పోవాలా.. ప్రచారానికి లేటవుతుంది.. ఉదయం 10 గంటలకే ఎండకే తట్టుకోలేకున్నాం.

పద్మ: టి పెట్టాల్నా.. ఎలా పెట్టాలి? పాల నారాయణ డబ్బులు ఇచ్చి రెండు నెలలు అయింది. రెండు రోజుల నుంచి పాలు కూడా రావడం లేదు. చెక్కర అయిపోయింది. పో.. పో.. అక్కడ నీ కోసం ఎదురు చూస్తుంటారు. వాళ్లే నీకు టి, మంచి అన్నీ పోస్తారు. నేను ఎట్లానో బాకీలు చేసి, తిప్పలు పడతా.

వెంకటేశ్వర్లు: సరే.. సరేలే.. నేను త్వరగా వచ్చేస్తా.. అన్నీ తెస్తా..

అని చెప్పుకుంటూ వెంకటేశ్వర్లు బండి తీసుకొని ఇంటి నుండి బయట పడ్డాడు.

వెంకటేశ్వర్లు నిజంగా ఈరోజు తొందరగానే ఇంటికి వస్తాడా? ఎన్నికలు ముగిసే వరకు ఇల్లు వాకిలి పట్టించుకోకుండా ఇట్లానే తిరుగుతాడా అనేది బేతాళ ప్రశ్న. ఇది ఎన్నికల సమయంలో కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకుల ఇళ్లల్లో కనిపిస్తున్న నన్నివేశం.

హోరా హోరీ పోరు చంద్రగిరిలో నెగ్గేదెవరు.!

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి)

చంద్రగిరి నియోజకవర్గ గడ్డపై టీడీపీ, వైసీపీలు విజయం కోసం హోరాహోరీగా తలపడుతున్నాయి. ఇరు పార్టీలు వ్యూహ, ప్రతివ్యూహాలతో దూకుడు పెంచాయి. తెలుగుదేశం పార్టీ నుంచి పులివర్తి నాని బరిలో ఉండగా వరుసగా రెండు సార్లు వైసీపీ నుంచి గెలుపు సాధించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. సుదీర్ఘకాలం పాటు వరుస పరాజయం చెందుతున్న టీడీపీ ఎలాగైనా ఈ దఫా నెగ్గాలనే పంతాలో వ్యవహరిస్తోంది. హ్యాట్రిక్ కోసం వైసీపీ పావులుకదుపుతోంది. ఈ క్రమంలో ఓటర్లను ఆకర్షించేందుకు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. ఆయా పార్టీ అసంతృప్తి నేతలను ఆకర్షించేసినిలో ఇరు పార్టీ అభ్యర్థులు దృష్టి సారించారు. ఇరు పార్టీల శ్రేణులు అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు వరుస కప్పదాట్లు వేస్తున్నారు. జిల్లా, రాష్ట్ర పార్టీల అదినాయకత్వాన్ని ముందుంచుకొని శ్రేణులను ఉత్తేజంపజేసే పనిలో అభ్యర్థులు బిజీ అయ్యారు. కొన్ని సందర్భాల్లో అధికార పార్టీ అవినీతి, అక్రమాలపై ప్రత్యర్థ పార్టీ అభ్యర్థులు విమర్శనాస్త్రాలు విసురుతుండగా, చిత్తూరు రౌడీ అంటూ అధికార పార్టీ టీడీపీ అభ్యర్థిపై ఆరోపణలు చేస్తూ నియోజకవర్గ రాజకీయాన్ని హీటెక్కిస్తున్నారు. హోరాహోరీ పోరులో ఎవరు నెగ్గుతారో ప్రజల తీర్పుపై ఆధారపడి ఉంటుంది.

రాష్ట్ర రాజకీయాల్లో చంద్రగిరి నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గం కూడా ఇదే. హేమాహేమీలు ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర రాజకీయాలనే శాసించారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు స్వగ్రామం నారావారిపల్లి కూడా ఇక్కడే ఉంది. ఆయన 1978లో ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 11సార్లు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాలు సాధించిన ఘనత మాజీ మంత్రి గల్లా అరుణకుమారికి మాత్రమే దక్కింది. 1994నుంచి వరుస పరాభవాలతో ఉన్న టీడీపీ ఈ దఫా ఎలాగైనా నెగ్గాలనే పంతాలో దూకుడు పెంచింది. 2014, 2019లో వరుస విజయాలు సాధించిన వైసీపీ హ్యాట్రిక్ కోసం ప్రయత్నాలు సాగిస్తోంది. విజయనగర రాజులు పరిపాలించి చంద్రగిరి గడ్డలో 2024ఎన్నికల హోరాహోరీ పోరులో విజయం సాధించి రాచాజు ఎవరపుతారనేదే ప్రస్తుతం హాట్ టాపిక్..

చంద్రగిరిలో బరిలో నెగ్గింది వీరే..

1. 1952 ఆది కేశవనాయుడు, కాంగ్రెస్
2. 1978 నారా చంద్రబాబు నాయుడు, కాంగ్రెస్
3. 1983 మేడేసాని వెంకట్రామానాయుడు, టిడిపి
4. 1985 ఎన్.ఆర్ జయదేవనాయుడు, టిడిపి
5. 1989 గల్లా అరుణకుమారి, కాంగ్రెస్
6. 1994 నారా రామ్మూర్తి నాయుడు, టిడిపి
7. 1999 గల్లా అరుణకుమారి, కాంగ్రెస్
8. 2004 గల్లా అరుణకుమారి, కాంగ్రెస్
9. 2009 గల్లా అరుణకుమారి కాంగ్రెస్
10. 2014 చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైసీపీ
11. 2019 చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైసీపీ

- రసవత్తరంగా మారిన రాజకీయం
- పోటాపోటీగా టీడీపీ, వైసీపీ ప్రచారాలు
- హ్యాట్రిక్ కోసం వైసీపీ దూకుడు
- ఎలాగైనా గెలవాలని టీడీపీ వ్యూహం
- ఇరుపార్టీల్లో వరుసగా నేతల కప్పదాట్లు
- హోరాహోరీ పోరులో విజయం ఎవరిని వరించనుందో..

వారసత్వాన్ని పునికిపుచ్చుకొని..

చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వారసుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వైసీపీ నుంచి బరిలో దిగారు. తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని తొలతగా తిరుపతి రూరల్ ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం ఆయనను తుడా చైర్మన్‌గా నియమించింది. తుడా పరిధిలో చేపట్టిన పనులు, అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మోహిత్‌రెడ్డి కుటుంబ సభ్యులంతా నియోజకవర్గంలో ప్రచారాలు చేస్తున్నారు.

నియోజకవర్గంలో మండలాలు ఇవే..
తిరుపతి రూరల్
రామచంద్రాపురం
పాకాల
చంద్రగిరి
చిన్నగొట్టిగల్లు
ఎర్రావారిపాళ్యం

ఓటర్ల వివరాలు
మొత్తం ఓటర్లు - 313159
పురుషులు - 152988
స్త్రీలు - 162109
ట్రాన్స్ జెండర్స్ - 62
పోలింగ్ కేంద్రాలు - 395

ఒక్క అవకాశమంటూ..

చంద్రగిరి నియోజకవర్గంలో గత ఎన్నికల్లో పరాజయం పాలైన పులివర్తి నాని తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని సానుభూతిని ముందుంచుకొని ఓటర్లను ప్రసన్నం చేసుకొని పనిలో పడ్డారు. స్థానిక ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తూ దొంగ ఓట్లపై గళమెత్తారు. అవినీతి, అక్రమాలు చేశారంటూ విమర్శనాస్త్రాలు వాడుతున్నారు. టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా ఉన్న పులివర్తినానిని చంద్రగిరి అభ్యర్థిగా ఆ పార్టీ మరోసారి బరిలో దించింది.

కుటుంబమంతా కలిసి ఎన్నికల ప్రచారంలో నిమఘ్నమైయ్యారు. వైసీపీ క్యాడర్‌లు తమవైపునకు లిచ్చుకోవడానికి నాని తీవ్ర ప్రయత్నాలు చేస్తూ వ్యూహత్మకంగా వ్యవహరిస్తున్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం టీడీపీని గెలిపించండి: థామస్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: రాష్ట్రాభివృద్ధి కోసం టీడీపీని గెలిపించాలని జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ కోరారు. ఆదివారం కార్వేటినగరం, వెదురుకుప్పం మండలంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా దగ్గుమళ్ళ ప్రసాద్‌రావును గెలిపించాలని అభ్యర్థించారు. తాము అధికారంలోకి

వస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేంద్రరెడ్డి, నాగేశ్వరరాజు, రవియాదవ్, తిరుమలనాథ్, రాము, హేమంత్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి పలువురు పాల్గొన్నారు.

ఆదరించండి.. చిత్తూరు అభివృద్ధి చేస్తాం: గురజాల

ప్రజాశక్తి-చిత్తూరులర్జన్:

ప్రజలందరూ ఆదరించి ఓటేసి గెలిపిస్తే చిత్తూరును అభివృద్ధి చేసి చూపిస్తామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ అన్నారు. ఆదివారం నగరంలోని 29, 38 డివిజన్లలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, ఆయన తనయుడు సీకే సాయికృష్ణారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి పనులు, ప్రవేశపెట్టబోయే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వనిత శ్రీనివాస్, వసంత్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, రాజారెడ్డి, ప్రసాద్, తేజ, వెంకటేష్, బిల్లి, సెంథిల్, సురేష్, ప్రదీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గెలిపించండి.. అభివృద్ధి చేస్తా

- కలసికట్టుగా గ్రామాల్లో ప్రగతిని సాధిద్దాం..
- ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థి కలికిరి మురిలిమోహన్

ప్రజాశక్తి-పూతలపట్టు: గ్రామాల్లో కుంటి పడిన అభివృద్ధిని అందరం ఏకమై ప్రగతి పథంలో నడిపిద్దాం అని టీడీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి కలికిరి మురళిమోహన్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళహారతులు పట్టి ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజలతో మమేకమవుతూ సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. టీడీపీ, జనసేన మ్యానిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు లెక్క చేయని పాలకులు అవసరమా అని ప్రశ్నించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేని నాయకులకు అధికారం ఉన్నా ప్రయోజనం లేదన్నారు.

ఇంటింటి ప్రచారంలో డాక్టర్ కలికిరి మురళిమోహన్

ప్రజలందరూ ఆశీర్వదించి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపిస్తే.. నియోజకవర్గంలో పారిశ్రామికాభివృద్ధితో పాటు రైతాంగానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దొరబాబు నాయుడు, గంగారపు గోపి, మురళి, చంద్రమౌళి, హిమగిరి నాయుడు, తులసీప్రసాద్, శివయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'తల్లికి వందనం'తో విద్యార్థులకు మేలు: జయప్రకాష్ నాయుడు

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్:

టీడీపీ ప్రకటించిన తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు అన్నారు. ఆదివారం బంగారుపాళ్యం మండలంలోని తుంబపాళ్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రకటించిన సంక్షేమ పథకాల్లో పేదలకు మంచి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో టీడీపీని ఆదరించి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్‌నాయుడు, హేమచంద్ర నాయుడు, జయచంద్రనాయుడు, లోకనాథం నాయుడు, కోదండయాదవ్, నీరజాక్షుల గౌడ్, మహేంద్ర గౌడు, గిరిధర్, రమేష్, రాధిక పలువురు పాల్గొన్నారు.

'మందకృష్ణ మాదిగ.. దళిత ద్రోహి'

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:

మందకృష్ణ దళితులను తాకట్టు పెడుతున్నారని ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నాయకులు వరదరాజులు, అశోక్ రాజ్, రమేష్, జయశేఖర్, నవీన్, చిన్నరాయుడు, ధనుంజయలు అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణకు చెందిన మందకృష్ణ మాదిగ ఆంధ్రాలో తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి రెండుగా విభజించిన టీడీపీకి మద్దతు ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులకు హోంమంత్రి, డిప్యూటీ సీఎం పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు.

వైసిపి అరాచక పాలనను అంతమొందించాలి: టీడిపి

ప్రజాశక్తి-రామకుప్పం:

ఐదేళ్ల వైసిపి అరాచక పాలనను అంతమొందించాలని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పట్రా నారాయణ, పార్టీ మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆనంద రెడ్డి, నరసింహులు, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు చలపతి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చిన్ని కృష్ణ కోరారు. ఆదివారం రాజుపేట, వీర్నమల, మనీంద్రం పంచాయతీలలో నిర్వహించిన శంఖారావం కార్యక్రమంలో వారు పాల్గొని సూపర్ సిక్స్ కార్యక్రమాలను ఇంటింటా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం వస్తేనే సుభిక్షంగా ఉంటుందన్నారు. వైసిపి పాలనలో దౌర్జన్యం, అరాచకం, అక్రమ కేసులు, భూ దందాలు, ప్రకృతి వనరుల దోపిడి తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా.. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలన్నా.. అది టిడిపి పాలనలోనే సాధ్యమని రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో గుర్తించారన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ఘన విజయం తప్పదనీ, కుప్పం నియోజకవర్గంలో ప్రజలంతా ఏకతాటిపై నిలిచి టిడిపి అధినేత చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని వారుకోరారు. కార్యక్రమాల్లో రామమూర్తి, టివి రవి, సుబ్రీ, విజయ్‌రెడ్డి, జయశంకర్, సత్యారఫీ, వెంకటాచలం, మంజు, నారాయణస్వామి, అలివేలు మంగమ్మ, పద్మమ్మ తదితరులున్నారు.

Format C-1

(For Candidate to publish in news Papers, TV)

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **M.C.VIJAYANANDA REDDY, S/o, LATE M.A.CHINNABBA REDDY, #2-1251/4, NIKHILANAND APPARTEMENTS, NALANDA NAGAR, B.V.REDDY COLONY, CHITOOR**

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY ELECTIONS (APLA -2024)**

Name of Constituency : **172-CHITTOOR**

I **M.C.VIJAYANANDA REDDY,** a candidate for the abovementioned election, declares for public information the following details about my pending criminal cases antecedents:

(A) Pending cases

S.NO.	Name of court	Case No. and dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Cr.No.82/2024	Charge sheet not yet filed.	Pending	U/s 188 r/w 34, 153(a) IPC, 125 RP Act 1951, Violation of Model Code of Conduct
2	C.C.No.307/2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Not yet Re Numbered)	C.C.No. 307/2015	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Sec.29 of wild life protection act, Illegal transport of red sandal
3	C.C.No.280/2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Not yet Re Numbered)	C.C.No. 280/2015	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Illegal transport of red sandal
4	C.C.No.323/2017 on the file of Hon'ble JFMC, Puttur Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Not yet Re Numbered)	C.C.No. 323/2017	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Illegal transport of red sandal
5	C.C.No.279/2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to	C.C.No. 279/2015	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Illegal transport of red sandal

పాచిగుంటలో టిడిపి ఇంటింటి ప్రచారం

ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని పాచిగుంట పంచాయతీలో మండల టిడిపి అధ్యక్షుడు స్వామి దాస్, రఘునాయుడు, శిల్ప ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఈ సందర్భంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ ఇంటింటికి వెళ్లి తనకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. సూపర్ సిక్స్ పాంప్లెట్లను పంచారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం మాధ్యం అన్నారు. డాక్టర్ థామస్‌కు భారీ ఎత్తున యువకులు మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయమ్మ, ధనుజయ నాయుడు, మురళి నాయుడు, జ్యోతి యాదవ్, దేవసుందరం, శ్రీధర్‌యాదవ్, రాము, మోహన్, చంద్ర, వినాయకం పాల్గొన్నారు.

మండలంలోని తిరువీధి కుప్పం పంచాయతీలో టిడిపి పార్లమెంట్ రైతు అధ్యక్షుడు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పాంప్లెట్లను ఇంటింటికి వెళ్లి పంచారు. కార్యక్రమంలో చిట్టిబాబు రెడ్డి, చిదంబరం పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

కందూరులో కవాతు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు

ప్రజాశక్తి-సోమల: సోమల మండలంలోని కందూరు వల్లిగట్ల, నగిరిండ్లు, కామిరెడ్డివారిపల్లి పంచాయతీలలో సిఆర్పిఎఫ్ దళాలు కవాతు నిర్వహించారు. ఎస్ఐ వెంకట నరసింహులు ఆధ్వర్యంలో 20మంది సిఆర్పిఎఫ్ జవాన్లు గ్రామాలలో కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తామున్నామంటూ భరోసా ఇచ్చేందుకు కవాతు నిర్వహించినట్టు తెలిపారు.

వైసీపీ ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న ఇందిరమ్మ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని వల్లిగట్ల, కామిరెడ్డివారిపల్లి, తమ్మినాయునిపల్లి పంచాయతీలలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి వెంకటమిధునెడ్డిల గెలుపు కోసం పెద్దిరెడ్డి ఇందిరమ్మ, వేణుగోపాలరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అభివృద్ధి చూసి మళ్లీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పెద్దిరెడ్డి వెంకటమిధునెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్ ప్రభుత్వాన్ని తీసుకురావాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ అమాస మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జీడీ నెల్లూరులో పోస్టల్ బ్యాలెట్ ప్రశాంతం

ఎంపీపీ పాఠశాల వద్ద క్యూలో టీచర్లు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిధిల 1680మంది ప్రభుత్వ టీచర్లకు గాను 1436మంది ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల్లో పాల్గొన్నారు. వీరందరి కోసం గంగాధర నెల్లూరు మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఎన్నికల కేంద్రం ఏర్పాటు చేశారు. ఇక్కడ ఆదివారం ఉదయం 10గంటల నుంచి టీచర్లు పోస్టల్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివ, ఏఆర్ఓ రవి తెలిపారు. కాగా పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

	Red sanders smuggling- Tirupati (Not yet Re Numbered)			
6	PRC No 23/2016 (Club Charge sheet is filed both in Crime no 35/2014 and Crime No 74/2014) Hon'ble III addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as PRC No 23/2016)	PRC No 23/2016	Pending	Sec.379,353,307 IPC R/w 34 IPC and Sec.20(1) (C)II, III,IV and Sec.29 of A.P. Forest act, Sec.229 of wild life protection act, Sec.55 of Bio diversity act Illegal transport of red sandal
7	PRC No 23/2016 (Club Charge sheet is filed both in Crime no 35/2014 and Crime No 74/2014) Hon'ble III addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as PRC No 23/2016)	PRC No 23/2016)	Pending	Sec.379,353,307 IPC R/w 34 IPC and Sec.20(1) (C)II, III,IV and Sec.29 of A.P. Forest act, Sec.229 of wild life protection act, Sec.55 of Bio diversity act Illegal transport of red sandal
8	C.C.No.278/2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as CC NO.542/23)	CC NO. 542/23	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Illegal transport of red sandal
9	C.C.No.37/2016 on the file of Hon'ble III addl., JFMC, Chittoor. Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Not yet Re Numbered)	C.C.No. 37/2016	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Sec.29 of wild life protection act Sec.30 of arms Act Illegal transport of red sandal
10	Hon'ble IV Addl., JFMC, Chittoor	C.C.No. 213/2016	Pending	Sec.34A of A.P. excise Act, Sec.487,420,120 B r/w 34 IPC, Supply of Spurious liquor during election
11	PRC No 75/2018, AJFCM Piler, Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of	PRC No 398/2023	Pending	Sec.379, 353 IPC and 20(1) (C) II,III,IV and Sec.29 of AP Forest act Illegal transport of red sandal

జనసేన నాయకుని ఇంటిపై వైసిపి నేతల దాడి

- ఇంటి గేటును పడదోసిన వైనం
- హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఆరణి శ్రీనివాసులు
- పోలీసులకు జనసేన నాయకుల ఫిర్యాదు

తిరుపతి బ్యూరో

జనసేన నాయకుడు రుద్ర కిషోర్ ఇంటిపై వైసిపి నాయకులు దాడి చేశారు. ఇంటి గేట్లను పడగొట్టి ఆయన కుటుంబ సభ్యులపై దాడికి యత్నించారు. 12వ డివిజన్ పరిధిలోని డిఆర్ మహల్ వెనుక వైపు ఉన్న వెంకటరెడ్డి నగర్‌లో జనసేన నాయకుడు రుద్రకిషోర్ నివాసం ఉంటున్నాడు. ఇదే ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకుడు జానీ అతని అనుచరులు రాత్రి రుద్ర కిషోర్ ఇంటిపై మందు తాగి దాడికి దిగారు. ఇంటి గేటును పగలగొట్టి రుద్రకిషోర్ కుటుంబ సభ్యులపై దాడికి యత్నించారు. బలిజ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశంలో ఉన్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రుద్రకిషోర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పోలీసులు విషయం తెలుసుకుని ఘటనాస్థలానికి చేరుకోగా సీఐ మహేశ్వర్‌రెడ్డితో ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ జనసేన నాయకుడు రుద్రకిషోర్ ఇంటిపై దాడి చేసిన వైసిపి నేతలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రుద్రకిషోర్ వైసిపి నాయకుడు జానీ అతని అనుచరులపై ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిరణ్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

'టీడీపీని గెలిపించండి'

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:

మండలంలోని గంగినాయనపల్లి, దేవదొడ్డి పంచాయతీలలో టీడీపీ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంచారు. టీడీపీ అభ్యర్థి మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డిని, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీడీపీ ప్రకటించిన సంక్షేమ పథకాలతో పేదల జీవితాలకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీని ఆదరించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణవేణి, జై కుమార్, రాధా కిషోర్, సుబ్రహ్మణ్యం శెట్టి, వెంకటరమణారెడ్డి, సాయిప్రతాప్ గౌడ, ముంతాజ్ హమీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకున్న 1,928మంది

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సాధారణ ఎన్నికలలో భాగంగా ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పిఓలు, ఏపీఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లు, ఆర్‌టిసి, పోలీసు, మెడికల్, అగ్నిమాపక శాఖల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని జాయింట్ కలెక్టర్, 172 చిత్తూరు అసెంబ్లీ నియజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలలో విధులలో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునే అవకాశం కల్పించిందని అందులో భాగంగా చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఈ నెల 13న జరగనున్న ఎన్నికలలో పాల్గొనే సిబ్బందికి ఆదివారం ఉదయం స్థానిక పివికెయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో 7పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ నిర్వహించగా 3,304మందికి గాను 1928మంది పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లు, ఆర్‌టిసి, పోలీసు, మెడికల్, అగ్నిమాపక శాఖల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో పెండాలు, తాగునీరు, మజ్జిగ, స్నాక్స్‌ను ఓటింగ్‌లో పాల్గొంటున్న ఓటర్లకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

- క్లస్టర్ ఇంచార్జ్ గంజి మాధవయ్య

ఎన్నికల ప్రచారంలో టీడీపీ నాయకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్:

పుత్తూరు రూరల్ మండలం శిరుగురాజుపాలెం గ్రామపంచాయతీలో ఆదివారం ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం క్లస్టర్ ఇంచార్జ్ గంజి మాధవయ్య, నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గ జరగాలంటే టిడిపి పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. యువతకు 20 లక్షలు ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి, స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేల, ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థిక సాయం, ప్రతినెలా అవ్వ, తాతలకు రూ.4000 పింఛను పథకాలు, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లను, 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళలకు రూ.1500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఈ సూపర్ సిక్స్ పథకాల వివరాలను తెలియజేస్తూ మే 13వ తేదీ జరగబోవు ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు.

	cases relating to Red sanders smuggling-Tirupati (Re Numbered as PRC No 398/2023)			
12	C.C.No.822/2019 on the file of Hon'ble Spl. Mobile JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Not yet Re Numbered)	C.C.No. 822/2019	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Sec.29 of wild life protection act Illegal transport of red sandal
13	CC No 376/2017 AJFCM, Piler Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Not yet Re Numbered)	CC No 376/2017	Pending	Sec.379, 353 IPC and 20(1) (C)II,III,IV and Sec.29 of AP Forest act Illegal transport of red sandal
14	CC No 354/2017 on the file of AJFCM, Piler Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Re Numbered as CC No 439/23)	CC No 439/23	Pending	Sec.379, 353 IPC and 20(1)(C) II,III,IV and Sec.29 of AP Forest act, Illegal transport of red sandal

(B) Details about the cases of conviction for criminal offences

S.NO.	Name of court & date (s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
	NIL	NIL	NIL
	NIL	NIL	NIL

*In the case of election to council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- (M.C.VIJAYANANDA REDDY)
172 – CHITTOOR ASSEMBLY CONSTITUENCY

వైసీపీదే విజయదుందుభి: సునీల్‌కుమార్

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

ప్రజాశక్తి-తవణంపల్లి: ఎన్నికల్లో మళ్లీ వైసీపీ విజయదుందుభీ మోగించి అధికారాన్ని చేపడుతుందని పూతలపట్టు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ జోస్యం చెప్పారు. ఆదివారం తవణంపల్లి మండలం అరగొండలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. సునీల్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేవలం వైసీపీ ఓట్లను చీల్చడానికి టిడిపి వారితో కుమ్మక్కై నీచ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థులు గత ఐదు సంవత్సరాలలో అవినీతిలో కూరుకుపోయి తనను విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తొందరలోనే ఎవరు అవినీతిపరులో తెలుస్తుందని ప్రజలు అంతా గమనిస్తున్నారని వీరు ఎత్తుగడలు ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరని తెలిపారు. ప్రచారంలో తవణంపల్లి మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

▶▶ కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అన్నూరి ఈశ్వర్

ప్రజాశక్తి-గంగవరం: రోహిత్ వేముల కేసు రీ ఓపెన్ చెయ్యాలని తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కేవీపీఎస్ ఏపీ రాష్ట్ర కమిటీ సభ్యులు, చిత్తూరు జిల్లా కార్యదర్శి అన్నూరి ఈశ్వర్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ వీసీ వివక్షతతో తనపై తీసుకున్న క్రమశిక్షణ చర్యలతో మనస్తాపంతో రోహిత్ 2016జనవరి 17న వర్సిటీ హాస్టల్. గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. రోహిత్ ఆత్మహత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వీసీ పొదిలి అప్పారావు కుల దురహంకార చర్యలతోనే దళిత విద్యార్థి రోహిత్ ఆత్మహత్య చేసుకొన్నాడని, రోహిత్ ఆత్మహత్య కేసులో వీసీ బీజేపీ నేతలనుతప్పించటానికి, రాష్ట్ర పోలీసులు కలెక్టర్ నివేదిక రాకముందే హైకోర్టుకు తప్పుడు నివేదిక సమర్పించారని పేర్కొన్నారు. ఈ కేసును రాజకీయ అంశంగా చూడకుండా సమగ్ర దర్యాప్తు విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నూరి ఈశ్వర్ డిమాండ్ చేశారు.

సంక్షేమ ఫలాలు అందాలంటే
జగన్ మళ్లీ సీఎం కావాలి: కృష్ణమూర్తి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని ఎం.కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో సర్పంచ్ రాజారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి వైసీపీని ఆదరించాలని ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే వెంకటే గౌడ్, ఎంపీ రెడ్డప్పను ఆఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణస్వామి, రూపా జైకుమార్, కొమ్ము వెంకటేష్, రాజన్న, బాలకృష్ణ, రవిచంద్ర గౌడ్, రేణుక శంకర్‌రెడ్డి, నాగభూషణ్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

తమిళనాడు మద్యం పట్టివేత

ప్రజాశక్తి-వెదురుకుప్పం: తమిళనాడు రాష్ట్రం నుంచి ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకొని ఇద్దరు వ్యక్తులను అరస్ట్ చేసినట్లు కార్వేటినగరం ఎస్ఐ ఆవుల వెంకటకృష్ణ ఆదివారం మీడియాకు వివరాలు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం పల్లిపట్టు నుంచి కనికాపురం గ్రామ మీదుగా కోటర్వేడు గ్రామానికి చెందిన వరదరాజు, వినోద్ అనే ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌లో 28 క్వార్టర్ బాటిళ్లు తమిళనాడు మద్యం బాటిల్లు తరలిస్తుండగా కార్వేటినగరం ఎస్ఐ సిబ్బంది వారిని పట్టుకుని అరెస్టు చేసి సదరు 28తమిళనాడు క్వార్టర్ బాటిళ్లను సీజ్ చేశామన్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వైసీపీలో చేరిన రాజేంద్రరెడ్డి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:
మండలంలోని మోట్లపల్లికి చెందిన టీడీపీ నేత రాజేంద్రరెడ్డి ఆదివారం వైసీపీలో చేరారు. మండలంలో వివిధ గ్రామాల్లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా రాజేంద్రరెడ్డి కృష్ణమూర్తి సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ, ఎంపీటీసీ సుజాత మోహన్, మాజీ సర్పంచ్ అశోక్‌రెడ్డి, పద్మమ్మ, బాలకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.



వైసీపీలో చేరుతున్న రాజేంద్రరెడ్డి

Format C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September,2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **Vadingadu Munaswamy Thomas S/o V.Prakasam,4-40,Near CSI Church Allagunta ,Annur Post, Karvetinagarm Mandal,Chittoor Dist,A.P**

Nameof political party : **Telugu Desam Party**

Name of Election : **Andhra Pradesh Legilative Assembly General Elections**

*Name of Constituency : **171-Gangadara Nellore Assembly Constituency(SC)**

I,**Vadingadu Munaswamy Thomas** candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

A. Pending Criminal cases

S. No	Name of the Court	Case No and Date	Status of of the Case(s)	Section (s) of acts concerned and brief Description of offences
1	Mahila Court Chennai,	FIR No.1418/ 2017 K-1 Sembium Police Station, S.C.No.97 of 2019.15.10.2017	Investigation Pending.	Section 341, 324, 307, 109 I.P.C Allegation with respect to Attempt of murder
2	City Civil Court, Sessions Judge, Magalir, Neethimandram	FIR No.1420/ 2017 K-1 Sembium Police Station, Chennai 06.10.2017	Investigation Pending.	Section 341, 294(b), 336, 392, 397, 506 (2) IPC Allegation with respect to Criminal intimidation.
3	Mahila Court Chennai,	FIR. 1561 of 2017, K-1 Sembium Police Station. 01.11.2017	Investigation Pending.	Section 341, 294(b), 336, 392, 397, 506 (2) IPC Allegation with respect to Criminal intimidation.
4	V Metropolitan Magistrate Court, Egmore, Chennai	FIR No. 454 of 2018 K-8 Arumbakam. 26.09.2018	Investigation Pending.	Section 354C, 354D, 506 (i) IPC Allegation with respect to outrage of modesty.
5	Magistrate Court, Puttur.	FIR No.74/ 2023 Karvet Nagar Police, Station, Chittoor Dis-trict. 07.04.2023	Closed	151 Cr.P.C. To prevent the commission of cognizable offence.
6	Addl Junior Civil Judge Court cum Magistrate Court, Tirupati	Crime No. 325/2019 East Police Station, Tirupati	Investigation Pending.	Section 420 IPC

B. Details about cases of conviction for criminal offences

S. No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	**Maximum Punishment Imposed**
1	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- VADINGADU MUNASWAMY THOMAS,MLA Contesting Candidate

171- Gangadara Nellore Assembly Constituency(SC)

కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి టిక్కీ రాయల్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు రూరల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కీరాయల్ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెడ్డిగుంట, మాపాక్షి, తోప్పాతిపల్లి, తుమ్మిందపాళ్యం, చిన్నసముద్రం, పెద్దశెట్టిపల్లి, నాయనిచెరువు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. హస్తం గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు నరేష్ ఉదయ్‌కుమార్, మధుకుమార్, సుమంత్, ఇజాక్ బాబు, సురేష్, లోకేష్, ఇక్బాల్ బాషా, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్ష

ప్రజాశక్తి- తడ:

మండలంలోని పులివేంద్ర గ్రామంలో ఉన్న పద్మావతి స్కూల్‌లో ఆదివారం నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్షకు 240 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా 228 మంది విద్యార్థులు హాజరుకాగా, 12 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షకు బాలికలే అధికంగా 70 శాతం బాలికలు 30 శాతం బాలురు హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్ష మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగిసింది. నీట్ పరీక్ష ట్రైనీ ఐపిఎస్ దేవరాజ్ పటేల్ పరీక్షా కేంద్రం భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నీట్ పరీక్షకు పద్మావతి స్కూల్ సెంటర్‌కు సూపరింటెండెంట్ సంజయ్ పాండా వ్యవహరించగా స్కూల్ టీచర్స్ ఇన్విజిలేటర్స్‌గా ఉన్నారు. నీట్ పరీక్షా కేంద్రానికి వచ్చిన విద్యార్థులకు ఎన్.వేంకటేశ్వర యాదవ్ హాల్ టికెట్ చెకింగ్, విద్యార్థులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. సహాయకారిగా పిఈటి తనీష్ ఉన్నారు.

సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన

టైగర్ ఆఫ్ మైసూర్ టిప్పు సుల్తాన్ పుస్తకం విడుదల

ప్రజాశక్తి- తిరుపతి టౌన్ :

టిప్పు సుల్తాన్ మన భారత స్వతంత్రం కోసం వీరమరణం చెందిందందుకు, నవ భారత్ సేవా సమాజ్ సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన 'టైగర్ ఆఫ్ మైసూర్ టిప్పు సుల్తాన్' పుస్తకాన్ని ఎన్ఏఎస్ఎస్ శిక్షణా కేంద్రంలో సంస్థ జనరల్ సెక్రటరీ మహమ్మద్ రహమతుల్లా షరీఫ్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సమన్వయకర్త సురేఖ, శిక్షకురాలు లావణ్య మాట్లాడుతూ దేశాన్ని స్వాతంత్ర్యం సాధించేందుకు భారతదేశ తొలి స్వాతంత్ర్య సమరయోధుడు టిప్పు సుల్తాన్ మతాలకు అతీతంగా ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. ఆంగ్లో-మైసూర్ యుద్ధం-2 యుద్ధభూమిలో భారతదేశం మొట్టమొదటి క్షిపణి రాకెట్‌ను టిప్పుసుల్తాన్ ప్రవేశపెట్టినట్టు వారు జ్ఞాపకం చేశారు. టైగర్ ఆఫ్ మైసూర్ టిప్పు సుల్తాన్ పుస్తకాన్ని తిరుపతిలోని వివిధ గ్రంథాలయాల్లో ఉంచుతున్నారని తెలియజేశారు. ఈపుస్తకం యువతకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఏఎస్ఎస్ సంస్థ సిబ్బంది సుమలత, జావీద్, నీలావతి, కళావాణి, సమీనా, షర్మిలాబాను, సాజిదా పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గం పరిధిలో 955మంది ప్రభుత్వ ఉద్యోగులు ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల్లో పాల్గొన్నారు. వీరందరి కోసం నగిరి నియోజకవర్గంలో ఫెసిలిటేషన్ కేంద్రం పుత్తూరు జడ్పీ ఉన్నత బాలికల పాఠశాల నందు ప్రత్యేక ఎన్నికల కేంద్రం ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం పదిగంటల నుండి పోస్టల్ బ్యాలెట్ హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పరిశీలించారు.

కులమతాల మధ్య మోడీ చిచ్చు

- కేంద్రంలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు
- ఆంధ్రప్రదేశ్‌ను మత్తాంధ్రప్రదేశ్ చేశారు
- మీడియాతో మాజీ ఎంపీ చింతమోహన్

మాట్లాడుతున్న చింతామోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రధానమంత్రిగా దేశంలో కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ కుల మతాల మధ్య చిచ్చు పెట్టగల వ్యక్తి మోడీ అని మాజీ ఎంపీ చింతామోహన్ వ్యాఖ్యానించారు. ఆదివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లకు మునుపు అదానీ ఆస్తులు రూ.60వేల కోట్లు ఉంటే ఇప్పుడు 16లక్షల కోట్లకు ఎలా చేరిందో దేశ ప్రజలందరికీ తెలుసు అన్నారు. ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేసింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఆయన తన నివాసం నుండి పర్యటనకు బయటకు రావాలంటే మేకప్ కోసం రూ.20వేలు ఖర్చు అవుతుందని వివరించారు. గడిచిన ఏళ్లలో ప్రధానమంత్రిగా కొనసాగిన వారిలో ఏ ఒక్కరూ తన వ్యక్తిగత సౌందర్యం కోసం ఇలా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయలేదన్నారు. పదేళ్లకు మునుపు అధికార దాహంతో నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తానని దేశ పౌరుల ఖాతాల్లోకి వేస్తానని చెప్పి నేటి వరకు ఆ ఊసే ఎత్తలేదు అన్నారు. మళ్లీ ప్రజల ముందుకు మళ్ళీ అధికారం ఇవ్వాలని కోరుతూ ఎలా వస్తున్నారని ప్రశ్నించారు. తిరుపతిలో ప్రచారంలో భాగంగా తిరుగుతుంటే పలకరించిన వ్యక్తి ప్రతిస్పందించలేని పరిస్థితుల్లో ఉన్నాడని, ఎన్నడూ లేని విధంగా మత్తుకు బానిసవుతున్నారని, ఆంధ్రప్రదేశ్‌ను మత్తాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. భారతీయ జనతా పార్టీకి కేంద్రంలో ఆశించిన స్థాయిలో సీట్లు రావని, కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు యార్లపల్లి గోపి, శాంతి యాదవ్, తేజోపతి, మునిశోభ పాల్గొన్నారు.

'ఎస్‌విసిఈ'లో ఉద్యోగ నైపుణ్యాలపై సెమినార్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్:

తిరుపతి కరకంబాడీలోని ఎస్.వి.సి.ఈ (శ్రీ వెంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్)లో కౌటిల్య ఇన్‌స్టిట్యూషన్ కంపెనీ ఆధ్వర్యంలో ఉద్యోగ నైపుణ్యాలు, కెరీర్ అవేర్‌నెస్ అనే అంశంపై బి.టెక్ తతీయ సంవత్సర విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో కౌటిల్య కంపెనీ డైరెక్టర్ (శ్రీధర్, సీనియర్ మేనేజర్ ఎస్.ఎస్.రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సుధాకర్‌రెడ్డి, ప్లేసెమెంట్ ఆఫీసర్ ఎస్.మోహన్‌రెడ్డి, విభాగాధిపతులు, హాజరయ్యారు. సెమినార్‌లో కౌటిల్య కంపెనీ డైరెక్టర్ (శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు కెరీర్‌లో స్థిరపడాలన్నా, కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగసాధన చెయ్యాలన్నా ముఖ్యంగా కావల్సింది తార్కిక ఆలోచన (లాజిక్)తో కూడిన పరిజ్ఞానం అన్నారు. సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో ఒడిదుడుకులు తట్టుకొని పైకి ఎదగాలంటే ఈ నైపుణ్యం అవసరమని అన్నారు. విద్యార్థులు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు అవలంభించుకోవాలంటే, ఈ ఎంప్లోయబిలిటీ (ఉద్యోగ అర్హత) నైపుణ్యాలపై పట్టు సాధించడంతోపాటు కోడింగ్, లాజికల్ థింకింగ్ చాలా అవసరం సూచించారు. కార్యక్రమంలో కౌటిల్య సీనియర్ మేనేజర్ ఎస్ఎస్.రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి రోజా మాయ మాటలను నమ్మి పోసపోకండి

సమావేశంలో మాట్లాడుతున్న చక్రపాణిరెడ్డి

▶▶ మాజీ శ్రీశైలం ట్రస్టు బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: విజయపురం, మంత్రి రోజా మాయ మాటలు నమ్మి మోసపోకండని మాజీ శ్రీశైలం ట్రస్టు బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరి మండలంలోని జంబాడ సమీపంలోని నెహ్రూనగరంలో లక్ష్మీపతిరాజు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తే నాకు తగిన గుణపాఠం నేర్పారని, ఆమె స్వార్థం కోసం మొదటి నుండి పార్టీ జెండా మోసిన వారిని దూరం పెట్టారని విమర్శించారు. నింద్రలో నేను, వడమాలపేటలో మురళీధర్‌రెడ్డి, పుత్తూరులో అమ్మలు, విజయపురంలో లక్ష్మీపతిరాజు, నగరిలో కేజే కుమార్ పార్టీ కోసం సొంత డబ్బులు వెచ్చించి పార్టీని బలోపేతం చేశామని, ఆమె అక్రమ వ్యాపారాలకు అడ్డుపడు తామని భావించి పార్టీ నుండి దూరం చేసుకుంటూ వచ్చారని, అందువలనే పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో ఆమె చెప్పే మాయ మాటలు, నాటికలను నమ్మవద్దండని, మళ్లీ గెలుచుకుంటే ఐదు సంవత్సరాలు కనబడరని హెచ్చరించారు. అనంతరం నగరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ వీరందరూ పార్టీకి రావడం చాలా ఆనందంగా ఉందని, సమిష్టి కృషి చేసి టీడీపీని ఎక్కువ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. అనంతరం పలువురు వైసీపీ నుంచి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు అధికార ప్రతినిధి చినబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్ రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలకం ఈశ్వర్ ప్రసాద్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మెరుపుల మహేష్, సామినాథన్, నాయకులు భాస్కర్ రెడ్డి, రవిశేఖర్‌రాజు, మణిరాజు, జయమూర్తినాయుడు, అరుణాచలంరెడ్డి, గుణమ్మ పలువురు పాల్గొన్నారు.

మూడు నెలల్లో ఎన్‌టిఆర్ జలాశయానికి నీళ్లు

- పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

వైఎస్సార్‌సీపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే అడవిపల్లి రిజర్వాయర్ నుంచి పైపులైన్ ద్వారా ఎన్‌టిఆర్ జలాశయానికి కృష్ణా జలాలను తీసుకొస్తామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల్లో భాగంగా స్థానిక గాంధీ విగ్రహం ఎదుట బహిరంగ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్తూరులో భూముల రెట్లు పెరగపోవడం అభివృద్ధికి నోచుకోకపోవడానికి గతంలో రౌడీరాజ్యం నడిచిందని అప్పట్లో ఎంఎల్‌ఏగా పనిచేసిన సీకే బాబే కారణమన్నారు. తెలుగుదేశం నుండీ పోటీ చేస్తున్న వ్యక్తులు బయటి ప్రాంతాల నుండీ వచ్చి చిత్తూరులో రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. చిత్తూరు అభివృద్ధి జరగాలంటే ఎంపిగా రెడ్డప్ప, ఎంఎల్‌ఏ విజయానందరెడ్డినికి గెలిపించాలని కోరారు. అమలు కాని సూపర్ సిక్స్ పథకాలతో చంద్రబాబు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఇచ్చిన మాటపై నిలబడే జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసి ప్రస్తుత ఎన్నికల్లో అమలు చేసే హామీలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. చిత్తూరు నియోజవర్గ అభివృద్ధి కోసం తనను గెలిపించాలని ఎంఎల్‌ఏ అభ్యర్థి విజయానందరెడ్డి కోరారు.

హోరెత్తుతున్న దగ్గుమళ్ళ ప్రసాదరావు ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:

పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం, మారేడుపల్లెలో ఆదివారం ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు ఇంటింటి ప్రచారం హోరెత్తింది. మారేడుపల్లికి చేరుకున్న ప్రసాదరావుకు టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మారేడుపల్లిలో జరిగిన రోడ్ షోలో దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడారు. తనపై చూపిన అధరాభిమానానికి మారేడుపల్లి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన దగ్గుమళ్ళ జగన్ పాలనలో పల్లె ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ యాజమాన్యపు హక్కు చట్టం

కుటుంబాలలో చిచ్చు పెడుతోందని విమర్శించారు. ఐదేళ్ల కాలంలో యువతను నిర్లక్ష్యం చేసిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు అని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు టిడిపి అధినేత చంద్రబాబు ఐటీ రంగాన్ని పరిచయం చేసి, నిరుద్యోగ యువతీ, యువకుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారని గుర్తు చేశారు. తనను ఆశీర్వదిస్తే.. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపడం పాటు అన్నదాతలకు అండగా ఉంటానని, అభివృద్ధి, సంక్షేమ అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. ప్రజా శ్రేయస్సు కోరుకుంటున్న కూటమి ఆదరించాలని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి బలపరిచిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని దగ్గుమళ్ళ ప్రసాదరావు అభ్యర్థించారు. కార్యక్రమంలో తవణంపల్లి మండలం టిడిపి నాయకులు సుధాకర్ నాయుడు, పెద్దిరెడ్డిప్ప నాయుడు, ఆర్సి చిన్న రెడ్డప్ప నాయుడు, రాఘవేంద్ర, యూత్ లీడర్ మురళి, సునీల్ కుమార్, గాలి దిలీప్, వెంకటేశ్వర చౌదరి, దిగువ మారేడుపల్లె యూత్, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.